# విపరీతమైన కాలుష్య ప్రాంతంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం

- కాలుష్య భారీ నుండి మా ప్రాంతాన్ని, మా ప్రజల ప్రాణాలను కాపాడండి
- ప్రధాన కూడళ్లలో ప్రజలకు అవగాహన కొరకు సైన్ బోర్డు లు ఏర్పాటు చేయాలి
- కాలుష్యనికి కారణం అవుతున్న పరిశ్రమల పై కఠిన చర్యలు తీసుకొవాలి
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబెర్ సెక్రటరీ రవి గుగ్లోత్ (ఐఏఎస్) కోరిన మద్దెల దినేష్

**అగ్నిదార న్యూస్ గోదావరిఖని టౌన్ :** రామగుండం పారిశ్రామిక ప్రాంతం అంటేనే కాలుష్య లోకంగా మారుతుందని తెలంగాణ రాష్ట్రం లోని పెద్దపల్లి జిల్లాలో ప్రముఖ పారిశ్రామిక కేంద్రం అయిన అతిపెద్ద రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్), నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్ టి పి సి), రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ ఎఫ్ సి ఎల్), కేశోరాం సిమెంట్స్ వంటి పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడి ప్రమాధకరంగా రామగుండం మారుతుందని గురువారం రోజున హైదరాబాదు లోని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పర్యావరణ భవన్ లో మెంబర్ సెక్రెటరీ రవి గుగ్లోత్ ఐఏఎస్ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

**అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ...**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమలు బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, యూరియా తయారీ, సిమెంట్ ఉత్పత్తి వంటి కార్యకలాపాల ద్వారా గణనీయమైన కాలుష్యాన్ని విడుదల చేస్తూనే ఉన్నాయి అన్నారు.రామగుండంలో కాలుష్య స్థాయిలు గురించి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు (టి ఎస్ పి సి బి) నివేదికలు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సి పి సి బి) డేటా ఆధారంగా, ఈ ప్రాంతంలో (పర్టిక్యులేట్ మ్యాటెర్) పిఎం2.5, పిఎం10, (సల్ఫర్ డయాక్సైడ్ 2), (నైట్రోజన్ ఆక్సైడ్ ) వంటి కాలుష్య కారకాలు గణనీయంగా ఉన్నాయని ఉదాహరణకు,సి పి సి బి యొక్క 2023 నివేదిక ప్రకారం, రామగుండంలో పిఎం2.5 స్థాయిలు ఉన్నాయని కొన్ని సమయాల్లో డబ్ల్యూ మార్గదర్శకాల కంటే 5-10 రెట్లు ఎక్కువగా ఉన్నాయని సూచించాయని వివరించారు. అలాగే కాలుష్యం యొక్క ప్రధాన వనరులైన సింగరేణి (ఎస్ సి సి ఎల్)) బొగ్గు తవ్వకం, థర్మల్ పవర్ ప్లాంట్ల ద్వారా ఫ్లై యాష్, సల్ఫర్ ఆక్సైడ్ 2, నైట్రోజన్ ఆక్సైడ్ విడుదల అవుతున్నాయని ఎన్ టి పి సి బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి వలన పిఎం2.5, పిఎం10, హెవీ మెటల్స్ విడుదల అవుతున్నాయని పేర్కొన్నారు.ఆర్ ఎఫ్ సి ఎల్ యూరియా తయారీ ప్రక్రియలో అమ్మోనియా, నైట్రేట్లు, మరియు ఇతర కెమికల్స్ నీటి మరియు గాలి కాలుష్యానికి దోహదం చేస్తున్నాయని,కేశోరాం సిమెంట్స్ సిమెంట్ తయారీలో డస్ట్ పార్టికల్స్ కర్భండయాక్సైడ్ (2), విడుదల అవుతున్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (టి ఎస్ పి సి బి) యొక్క 2022-2023 నివేదికల ప్రకారం, రామగుండం లోని థర్మల్ పవర్ ప్లాంట్లు సంవత్సరానికి సుమారు 3.5 నుండి 4 కోట్ల టన్నుల బొగ్గును ఉపయోగిస్తాయన్నా సమాచారం ఉందని, దీని వల్ల ప్రజలకు ఆరోగ్య ప్రభావాలు శ్వాసకోస వ్యాధులు గాలిలో పీఎం2.5 పీఎం10 ఉన్నత స్థాయిల వలన స్థానిక ప్రజలకు ఆస్తమా, బ్రాంకైటిస్, ఊపిరితిత్తుల క్యాన్సర్ రిస్క్ పెరుగుతుందని 2024లో హైదరాబాద్‌లోని ఒక ఎన్ జి ఓ నిర్వహించిన సర్వేలో, రామగుండంలో 30% మంది పిల్లలు శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తేలిందని ప్రజలకు రోజు రోజుకి కిడ్నీ వ్యాధులు ఆర్ ఎఫ్ సి ఎల్ వంటి కంపెనీల నుండి విడుదలయ్యే కెమికల్స్ (అమ్మోనియా, నైట్రేట్లు) గోదావరి నది భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయని ఇది కిడ్నీ వ్యాధులకు దారితీస్తుందని స్థానికంగా డయాలసిస్ రోగుల సంఖ్య కూడ ఈ మధ్య అత్యధిక శాతం పెరిగిందని,2023 ఒక అధ్యయనం (ఇండియన్ జర్నల్ ఆఫ్ నెఫ్రాలజీ) నిర్ధారించిందని, ఇంకా ఇతర వ్యాధులు హెవీ మెటల్స్ (ముఖ్యంగా ఆర్సెనిక్, కాడ్మియం) వలన చర్మ వ్యాధులు నాడీ సంబంధిత సమస్యలు కూడా నమోదు అవుతున్నాయని వారికీ తెలిపారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల యొక్క పర్యవేక్షణ లోపం వల్ల ఎన్ టి పి సి రామగుండం యొక్క ఫ్లై యాష్ డంపింగ్ వలన స్థానిక గ్రామాలలో నీటి కాలుష్యం కుడా ఏర్పడనప్పుడు, సింగరేణి ఓపెన్ కాస్టు బ్లాస్టింగ్లా మీద ఆర్ ఎఫ్ సి ఎల్ అమోనియా గాలిలో నీటిలో విడుదల అయినప్పుడు, గోదావరి నదిలో ఇతర పరిశ్రమల నుండి విడుదల అయ్యే ఆర్ ఎఫ్ సి ఎల్ కెమికల్స్ వలన బి ఓ డి (బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్) స్థాయిలు పెరిగాయని, సి పి సి బి 2024 నివేదిక ప్రకారం, రామగుండం సమీపంలోని గోదావరి నీటిలో నైట్రేట్లు ఫాస్ఫేట్ల స్థాయిలు గరిష్ట పరిమితులను మించాయన్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు ఫిర్యాధులు చేసినప్పటికి వాటి పై కనీసం కఠిన చర్యలు కూడ తీసుకోక పోవడమే వీటి అన్నిటికి కారణం అవుతుంది.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు (పి సి బి) ప్రజలకు కాలుష్య స్థాయిల గురించి తగినంత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వాటి కోసం సైన్ బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్ర వెబ్‌సైట్‌లో లభ్యమైన డేటా ప్రకారం, రామగుండంలో గాలి నాణ్యత సూచిక (ఏక్యూఐ) తరచూ 150-200 మధ్య ఉంటుంది, ఇది అనారోగ్యకరమైన స్థాయిగా వర్గీకరించబడుతుందన్నారు.ఎన్ టి పి సి , ఎస్ సి సి ఎల్ థర్మల్ ప్లాంట్లలో ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్ (ఈ ఎస్ పి) ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్ జి డి) వంటి సాంకేతికతలను అమలు చేయాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆర్ ఎఫ్ సి ఎల్, ఎస్ సి సి ఎల్, ఎన్ టి పి సి, కిశోరాం వంటి, అన్ని కంపెనీలు వేస్ట్ వాటర్, ట్రీట్‌మెంట్ ప్లాంట్లను జెడ్ ఎల్ డి ప్లాంట్ లను ఏర్పాటు చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి ప్రజలకు అవగాహన కల్పించడానికి కాలుష్యాన్ని నియంత్రించడానికి అన్ని ప్రాంతాల్లో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలి.దీని ద్వారా ప్రజలకు కాలుష్యం యొక్క ప్రమాదాల గురించి నివారణ మార్గాల గురించి తెలుస్తుందని, కాలుష్య నియంత్రణ మండలి ప్రజలకు సైన్ బోర్డుల ద్వారా కాలుష్యం యొక్క హానికరమైన ప్రభావాల గురించి దానిని ఎలా నివారించవచ్చో తెలియజేయాలని పేర్కొన్నారు. సైన్ బోర్డులు కాలుష్యానికి కారణమయ్యే చర్యలను నివారించడానికి ప్రజలను ప్రోత్సహిస్తాయి. ఉదాహరణకు, చెత్తను రోడ్లపై వేయడం, పరిశ్రమల నుండి విడుదలయ్యే వ్యర్థాలను నదుల్లో కలపడం వంటి వాటిని నివారించవచ్చని తెలిపామన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన



కూడలలో సైన్ బోర్డులు అన్ని ముఖ్యంగా పరిశ్రమలు, పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్లు, ఇతర రద్దీ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని,సమాచార బోర్డులు,సైన్ బోర్డులు కాలుష్య స్థాయిలు, పర్యవేక్షణ డేటా, కాలుష్యాన్ని నియంత్రించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి సమాచారాన్ని అందించాలి. సైన్ బోర్డులు ప్రజలను కాలుష్య నియంత్రణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి ప్రోత్సహిస్తాయని సైన్ బోర్డులు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే భాషలో ఉండాలని, అవి దృశ్యమానంగా ఆకర్షణీయంగా ఉండాలని,కాలుష్య నియంత్రణ చర్యలకు సంబంధించిన సూచనలు కూడా ఉండాలని, ఆ విధంగా, కాలుష్య నియంత్రణ మండలి సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో అవగాహన పెంచి, కాలుష్యాన్ని నియంత్రించడంలో పూర్తిగా సహాయపడుతుంది. ఎంతో కొంత టి ఎస్ పి సి బి కొన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అవి సమర్థవంతంగా అమలు చేయడం లేదు, పరిష్కారాలుగా, సాంకేతిక మెరుగుదలలు, పునరుత్పాదక శక్తి, ప్రజల అవగాహన కార్యక్రమాలు ఎంత అయిన అవసరం ఉందిన్నారు.పై విషయాలు అన్నింటిని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రెటరీ రవి గుగులోత్ ఐఏఎస్ విన్నవించడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యాన్ని నివారించే దిశగా ప్రయత్నాలు చేస్తామని అదేవిధంగా గోదావరిఖని ప్రాంతంలో సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని మధ్యలో దినేష్ తెలిపారు.


## ఏరియాలోని క్వార్టర్స్ మరమ్మత్తులు వెంటనే చేయించాలి

- సిఐటీయు



**అగ్నిదార న్యూస్ గోదావరిఖని టౌన్ :** సింగరేణి ఆర్జి2 ఏరియా లోని 8ఇంక్లైన్ కాలనీ పోతన కాలనీలలో క్వార్టర్స్ లో ఉంటున్నటువంటి కార్మిక కుటుంబాలు పెను ప్రమాదంలో ఉన్నటువంటి క్వార్టర్స్ మరమ్మత్తుల గురించి ఇంకా అనేకమైనటువంటి సమస్యలపై సీఐటీయు నాయకుల ఆధ్వర్యంలో జిఎం కి వినతి పత్రం అందజేశారు.గత వారం రోజులుగా ఆర్జి టు బ్రాంచ్ నాయకత్వంతో, సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పోతన కాలనీ 8 ఇంక్లైన్ కాలనీ లో బస్తీ బాట చేపట్టారు. ఈ బస్తీ బాటలో కార్మిక కుటుంబాల నుండి క్వార్టర్స్ విషయంలో అనేకమైన సమస్యలతో పెను ప్రమాదం పొంచి ఉన్నటువంటి క్వార్టర్స్ గురించి విస్తృ పోయే అనేకమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఇంటి పై కప్పు పెచ్చులు పెచ్చులుగా ఊడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కార్మికుల మీద పడి గాయాలపాలవడం, వర్షం పడితే పైకప్పు నుండి ఇంట్లోకి నీరు వరదలుగా రావడం, ఇంట్లో బకెట్లు బిందెలు పెట్టుకొని కార్మికుడు కుటుంబంతో బిక్కుబిక్కు నా నివాసం ఉంటున్నట్లు,ఎక్కడ పైకప్పు ఊడి మీద పడుతుందో అని భయాందోళనలో కుటుంబ సభ్యులు నివాసం ఉండడం బాధాకరమని, ప్రతిరోజు కంపెనీ కి తన శక్తిని కూడా కట్టుకొని లాభాలు తీసుకోవచ్చినటువంటి కార్మికుడు డ్యూటీ కి వచ్చిన తర్వాత తన కుటుంబం ఇంట్లో ఉన్నటువంటి ప్రమాదం గురించి ఆందోళన చెందుతున్నాడు.అసలు కంపెనీలో సివిల్ డిపార్ట్మెంట్ ఉందా ఉంటే కేవలం కాంట్రాక్టుల జేబులు నింపటానికేనా కార్మికులు ఇంటి పైకప్పు పరిసరాలు,నీటి సౌకర్యాల గురించి అనేకసార్లు ఫిర్యాదు చేసినా కూడా వాటి సమస్యను సివిల్ డిపార్ట్మెంట్ లో ఉన్నటువంటి క్రింది స్థాయి సూపర్వైజర్స్ పట్టించుకోకుండా వారితో హేళనగా మాట్లాడటం జరుగుతుందని కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు అలాగే నీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని పాత పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా తక్కువగా వస్తుందని కార్మిక సమస్యలను పరిష్కరించాలని అనేక సమస్యలు పైన జిఎం వివరించి త్వరగతిన ఇట్టి సమస్యను పరిష్కరించాలని సమస్యలన్నింటినీ రాతపూర్వకం గా వినతి పత్రం ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, సోమవారపు వెంకన్న, అట్ల సంపత్ కుమార్, రాంసాగర్, రాంప్రసాద్, సారంగం, సాంబారావు, సంపత్, ఆర్జి-త్రీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు




**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ లోని రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోజున గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తుండగా విధుల్లో భాగంగా హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాలకు కెమెరాతో ఫోటోలు తీస్తుండగా నడుచుకుంటూ వెళ్తున్న గోదావరిఖని పవర్ హౌస్ కాలనీకి చెందిన అనుమాల మనోజ్ కుమార్ తండ్రి శ్రీనివాస్, (28) ఫోటోలు బాగా తీయు మీకు బాగా బలిసి ఫోటోలు తీస్తున్నారు.ఇంకా ఎన్ని ఫోటోలు తీస్తావ్ అంటూ అనవసరంగా ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగిస్తూ దురుసుగా ప్రవర్తిస్తూ ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ ఇంకోసారి ఫోటోలు తీయద్దని బెదిరించగా ఇదే విషయాన్ని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కు తెలియపరచగా ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ ను వెంటనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయమని చెప్పగా కానిస్టేబుల్ ఫిర్యాదు చేయగా వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆదేశానుసారం వన్ టౌన్ ఎస్సై భూమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఎవరైనా ట్రాఫిక్ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఆదివరాహస్వామి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి.. "



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరాహస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలి రావాలని ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కల్వకుంట్ల వరప్రసాద చార్యులు కోరారు. ఈ మేరకు గురువారం ఆదివరాహస్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి వారి జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 7వ తేదీ వరకు ఆదివరాహ స్వామి జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జయంతి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలోని నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు. మూడు రోజులపాటు నిత్యభిషేకం ఆది వరాహ.. హవనము, భూ ఆదివరాహ స్వామి వారి కల్యాణోత్సవం వివిధ కార్యక్రమాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామానుజ, కల్వల సంతు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ఏఐసిసి ఆదేశాల మేరకు పాదయాత్రలో పాల్గొన్నా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రంగారెడ్డి జిల్లాలోని పరిగి నియోజకవర్గ కేంద్రంలో ఏఐసిసి ఆదేశాల మేరకు నిర్వహించిన పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాదయాత్ర లో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాదయాత్రలో నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలను తెలుసుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఆయన తోపాటు పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో జరిగే వరుస దొంగ తనాలపై నిఘా ఏర్పాటు చేయాలి

పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులను పరిశీలించిన డి.ఎస్.పి వెంకట్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను, కేసు ఫైల్స్ ను తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా దొంగతనాలు జరగకుండా రాత్రి బాగా గస్తీ నిర్వహించాలని పాత నేరస్తులను రాత్రి సమయంలో తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించిన డీఎస్పీ వెంకట్ రెడ్డి,పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించడం సూచించారు. అదేవిధంగా సిబ్బంది సైబర్ నేరాల పట్ల, సీసీ కెమెరాలు పెట్టుకోవడం వలన ఉపయోగాలను ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసుల యొక్క ఇమేజ్ పెంచే విధంగా పోలీస్ సిబ్బంది పనిచేయాలని సిబ్బందికి తెలియజేయడం జరిగింది అదేవిధంగా పోలీస్ సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ విధుల పట్ల ఏకాగ్రత కలిగి ఉండాలని సిబ్బందికి తెలిపినారు.ఈ కార్యక్రమంలో, సిఐ కల్వకుర్తి నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డి, ఏఎస్ఐలు హనుమంత్ రెడ్డి, శ్రీనివాసులు , మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడీలకు గుర్తింపు లేదు



మాజీ జెడ్పీటీసీదశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కాంగ్రెస్ ప్రభుత్వం లో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి మంత్రి వర్గం లో ఒక్క లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. లంబాడీలకు జరిగిన అన్యాయం గురించి లంబాడి విద్యార్థి సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఈ సందర్భంలో ముందస్తుగా ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ తో పాటు పలువురు నాయకులను కడ్తాల్ పోలీసులు అరెస్టు చేశారు. మాయ మాటలు చెప్పి లంబాడీల ఓట్లను దండుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ లంబాడీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి కావాలని లంబాడీలకు అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.అరెస్టు అయిన వారిలో డైరెక్టర్ సేవ్య నాయక్ ,మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు పాండు నాయక్, శీను నాయక్, మోతిలాల్ నాయక్, కిషన్ నాయక్, చందర్ నాయక్, కిషన్ నాయక్, భిక్య నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

